క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం : మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ (రాత్రి కాపలాదారు), పోస్టు ఖాళీగా ఉన్నందున అర్హత ఉన్న మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నైట్ వాచ్‌మెన్ ఉద్యోగానికి 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వరకు ఉండాలని, 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళ అభ్యర్థులకు అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా మండల లోని టీజీ మోడల్ స్కూల్‌లోని వసతి గృహంలో కుక్ (వంట మనిషి) పోస్టు ఖాళీగా ఉందని, 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారు 7వ తరగతి అర్హత ఉన్న అభ్యర్థులు దర ఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి ఉన్న మహిళ అభ్యర్థులు ఈ నెల 16వ తేదీ వరకు కస్తురిబా గాంధీ పాఠశాలలో అందజేయాలని తెలిపారు.

విద్యాశాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను అడ్‌హక్ పద్ధతిలో ప్రమోషన్లు కల్పించి భర్తీ చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో పర్యవేక్షణ పోస్టులు పూర్తిగా ఇన్‌చార్జ్‌లు కొనసాగుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 30జిల్లాల్లో విద్యాశాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 58డిప్యూటీ విద్యాశాఖాధికారి పోస్టులు, 830 మండల విద్యాశాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో గోపినాయక్, మక్లానాయక్, సైదానాయక్, .జామ్లు, మోతీలాల్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాల్వాయి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినుల ప్రతిభ

గుర్రంపోడు : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాస రచన, చిత్రలేఖన పోటీల్లో గుర్రంపోడు మండలంలోని పాల్వాయి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు జె. గాయత్రి, ఎం ఉమా, కె. యామినిలు వరుసగా ప్రథమ , ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకొని జిల్లా సెక్టోరియల్ అధికారి రాచందర్‌నాయక్, ఇతర అధికారుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



సభ్యత్వాలు అందజేస్తున్న నర్రా శేఖర్‌రెడ్డి

గుర్రంపోడు : ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కోదాటి మదుసూదన్, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, కోశాధికారి సురేష్, సభ్యులు కట్ట వెంకటేశం, గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భగవంతరావుకు నివాళి



నివాళులర్పిస్తున్న మండలి చెర్మన్ సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్

డిండి : మండల పరిధిలోని రుద్రాగుడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతరావు మృతిచెందాడు. శుక్రవారం శాసన మండలి చెర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మృతుడి స్వగ్రామంలో భగవంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భగవంతరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే బాలునాయక్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఏఐవైఎఫ్ జెండా ఎగురవేయాలి

డిండి : మండలంలోని ప్రతి గ్రామంలో ఏఐవైఎఫ్ జెండా ఎగురవేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల్ల నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్ మహమ్మరిని పారదోలేందుకు యువత చైతన్యవంతులు కావాలన్నారు. ప్రజాసమస్యలపై భవిష్యత్తులో నిర్వహించే పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి కనకచారి, ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు నరేష్, మహేష్, కోశాధికారి నాయక్ మధుకర్, ఆదిల్,ప్రవీణ్, గోవర్ధన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మురిపించి.. ముఖం చాటేసి

- వర్షం కోసం ఎదురుచూపులు
- మొలకలు వచ్చి ఎండిపోతున్న మొక్కలు
- ఆందోళనలో రైతులు





పత్తి మొక్కలను కాపాడుకునేందుకు స్ప్రింక్లర్ల ద్వారా నీటిని అందిస్తున్న రైతు (ఇన్‌సెట్‌లో) వాడుబడుతున్న పత్తి మొక్క

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రైతులు సాధారణంగా కాలంతో పాటు కార్తెలను నమ్ముకొని వ్యవసాయం చేస్తుంటారు. బలమైన కార్తెల్లో పంటలను సాగు చేసినట్లయితే పంటకు బలం చేకూరడంతో అధిక దిగుబడులు వస్తాయని రైతుల నమ్మకం. అందుకు అనుగుణంగానే ఈ ఏడాది రుతుపవణాలు కూడా ఇరవై రోజులు ముందుగానే ప్రవేశించడంతో రోహిణి కార్తెలోనే వర్షాలు కురిశాయి. ఆ వర్షానికి రైతులు దుక్కులను దున్నుకొని సాగుకు సిద్ధం చేశారు. ఆ తరువాత ఆరుద్రకార్తెలో కురిసిన అడపదడప జల్లులకు రైతులు పత్తి విత్తనాలను నాటారు. ఇరవై రోజులుగా వర్షాలు లేకపోవడంతో విత్తిన పత్తి విత్తనాలు భూమిలోనే ఉండిపోయాయి. అడపదడప మొలిచిన మొలకలు ఎండవేడికి తట్టుకోలేక వడలిపోతున్నాయి. మబ్బులు కమ్ముకుంటున్నాయి, మేఘాలు ఊరిస్తున్నాయి.. వాతావరణం చల్లబడుతోంది కానీ చినుకు మాత్రం నేలజారడం లేదు. దీంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో రైతులు కొట్టుమిట్టాడుతూ ఆకాశం వైపు చూస్తున్నారు.

అధిక విస్తీర్ణం వర్షాధారమే..

మండలంలో ఈ ఏడాది 18 నుంచి 19 వేల ఎకరాల్లో పత్తి పంటను రైతులు సాగు చేసినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. సాగు చేసిన పంటల్లో 70శాతానికి పైగా వర్షాధారంపై ఆధారపడి సాగు చేసిన పంటలే. మండలంలో సాగు నీరు అందించేందుకు చెరువులు, వాగులు, చెక్ డ్యాంలు నిర్మించకపోవడంతో ఇక్కడి రైతులు ప్రతి సంవత్సరం వర్షాలపైనే ఆధారపడి సాగు చేస్తూ నష్టపోతూనే ఉన్నారు. ఇప్పటి వరకు ఒక్కో రైతు రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు పెట్టుబడులు పెట్టారు. దీంతో పెట్టిన పెట్టుబడులు మట్టిపాలయ్యేలా ఉందంటూ రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

రైతుల భగీరథ ప్రయత్నం

బోరు, బావుల ఆధారంగా పత్తి పంటను సాగు చేసిన రైతులు వాటిని కాపాడుకునేందుకు భగీరథ ప్రయత్నం చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రిప్పు, స్ప్రింక్లర్ల ద్వారా పంటకు నీటిని అందిస్తున్నారు. రోజుకు రెండు ఎకరాలకు కూడా నీరు అందడం లేదని, రెండు రోజుల్లోనే తేమ పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్ప్రింక్లర్ల ద్వారా నీటిని అందిస్తున్నాం



ఇరవై రోజుల క్రితం కురిసిన చిన్న, చిన్న జల్లులకు పత్తి పంటను సాగు చేశా. సగానికి పైగా మొలకలు రాకపోవడంతో మరలా రెండోసారి విత్తాల్సి వచ్చింది. ఆ తరువాత మొలకెత్తినా ఇప్పటి వరకు మరలా వర్షం లేకపోవడంతో మొక్కలు వాడుబడుతున్నాయి. దీంతో చేసేదేమి లేక రోజుకు కొంచెంగా స్ప్రింక్లర్ల ద్వారా పంటను కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్న.

– అంగోతు స్వామి నాయక్, రైతు రంగుండ్లతండా

సరైన వర్షమే పడలేదు



రోహిణి కార్తెలో తప్ప ఇప్పటి వరకు సరైన వర్షమే కురవలేదు. పదిహేను రోజుల క్రితం కురిసిన చిన్న చిన్న జల్లులకు కార్తెలు పోతున్నాయని విత్తనాలు విత్తితే అవి సగానికి పైగా మొలకెత్తలేదు. మరలా విత్తుదామంటే వర్షం లేకపోవడంతో ఏం చేయాలో తెలియక అయోమయంలో ఉన్నాం. ఇప్పటికే ఎకరాకు రూ. 15వేలు పెట్టుబడి వచ్చింది.

– మెండె రాములు, రైతు, యల్లాపురం

కాంగ్రెస్‌తోనే బీసీ వర్గాల అభ్యున్నతి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి : ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : బీసీ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేబినేట్‌లో అమోదం పొందిన సందర్భంగా శుక్రవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎంపీ రఘువీర్‌రెడ్డి చిత్రపటాటలకు ఆయన పాలాభిషేకం చేశారు. అంతకు ముందు డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినేట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి నర్సిం హ, నల్లగాసు జాన్‌యాదవ్, ఎండీ యూనూస్, పున్న వెంకటేశ్వర్లు, హన్మంతు వెంకటేష్ గౌడ్, శిరందాసు కృష్ణయ్య, గోవిందు యాదవ్, పాపా నాయక్, కొర్ర రాంసింగ్, వెంకటయ్య, నాయకులు, కార్యకర్తలున్నారు.

ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చింతపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తేదేడు గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల తాగునీటి కోసం ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గ్రీన్ కో సోలార్ కంపెనీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన గ్రీన్ కో కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు.అనంతరం గ్రామంలోని వివిధ కూడళ్లలో వన మహోత్సవం సందర్భంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ జిల్లా నాయకులు కాయితి జితేందర్ రెడ్డి, ఎంపీడీఓ సుజాత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తీదేడు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, మాజీ జెడ్పీటీసీ జటావత్ హరి నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గోవిందునాయక్ మృతి బాధాకరం

కొండమల్లేపల్లి : మండలంలోని వద్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మంజ్యతండాకు చెందిన నేనావత్ గోవిందునాయక్ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారంగోవిందునాయక్ మృతి చెంగా శుక్రవారం కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, వేమన్‌రెడ్డి, దొండేటి మల్లారెడ్డి, అనంతగిరి, లక్కునాయక్ తదితరులున్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



హాలియా : జూనియర్ కళాశాలలో డ్యూయల్ డెస్క్ బెంచీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



పెద్దవూర : కేజీబీవీ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులతో మంచి భవిష్యత్ పొందాలని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సూచించారు. తన సొంత నిధులతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన 150 డ్యూయల్ డెస్క్ బెంచీలను పంపిణీ చేసి మాట్లాడారు. అలాగే నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులకు జాతీయ ఆహార భద్రత, పోషణ నిర్వహణ పథకం ద్వారా మంజూరైన ఉచిత కంది విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి దస్రూనాయక్, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఏడీఏ సరిత, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సెన్ ఉన్నారు.

ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది

పెద్దవూర : అభివృద్ధే ఎజెండాగా రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో రూ.1.54 కోట్ల నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యాలయంలో డైనింగ్ హాల్, వంటగదులు లేవని, ప్రహరీ ఎత్తు పెంచాలని ఎస్‌ఓ జ్యోత్స్న ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కేజీబీవీ ఆవరణలో మొక్క నాటారు. గత విద్యా సంవత్సరంలో పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను శాలువాలతో సత్కరించారు. ఎంఈఓ తరి రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంఎస్‌ఓ ఎస్‌పీ రాజ్‌కుమార్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరి, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏపీఓ గోపాల్‌రెడ్డి, లస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజాప్రభుత్వంలో విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యాగుల పంపిణీ, కంప్యూటర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొన్నేళ్లుగా విద్యారంగానికి తన ఫౌండేషన్ ద్వారా విశేషంగా కృషి చేస్తున్న ఆ ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డిని అభినందించారు. పాఠశాలలో సరిపడా గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల హెచ్‌ఎం సక్రునాయక్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి దృషికి తీసుకురాగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 150కి చేర్చినట్లయితే తన సొంత డబ్బులతోనే అదనపు గదుల నిర్మిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హాలియా ఏఎంసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్, ఎంఈఓ కె. శ్రీనివాస్, ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పెంకీసు పాపిరెడ్డి, నాయకులు ఉన్నారు.

రహదారిపై బీభత్సం సృష్టించిన వ్యక్తి అరెస్ట్

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని గూడూరు వద్ద ఈ నెల 7న రాత్రి అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై బీభత్సం సృష్టించిన వ్యక్తిని శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గూడూరులో ఈ నెల 7న ప్రమాదం జరగగా ఆ సమయంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ నూకపంగు శ్రీనివాస్ బీభత్సం సృష్టించిన యువకుడికి సర్దిచెప్పి పంపించాడు. ఈ విషయాన్ని మనుస్సులో పెట్టుకున్న యువకుడు అదే రోజు గంట తరువాత తన స్నేహితుడితో కలిసి శ్రీనివాస్‌ను చంపాలనే ఉద్దేశంతో దాడికి యత్నించగా స్థానికులు ప్రతిఘటించారు. ఆ సమయంలో ఆ యవకుడు ఆ రహదారిపై వెళ్తున్న వాహనాలను ఆపి చేతులతో అద్దాలు పగులగొడుతుండడంతో పోలీస్‌కు సమాచారం అందించారు. దీంతో ఆ యువకుడి గంజాయి మత్తులోబీభత్సం చేస్తున్నాడని అనుమానించి అతడికి గంజాయి టెస్ట్ నిర్వహిస్తే నెగిటివ్ రిజల్ట్ రావడంతో యువకుడిపై కేసు నమోదు చేసి శుక్రవారం నల్లగొండ జేజేబీ కోర్టులో హాజరుపరిచారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషిచేయాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ మౌనిక

దేవరకొండ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వృత్తి మార్గదర్శన కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. విద్యార్థులు సమయపాలన పాటించడంతో పాటు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలన్నారు. చదువుతో పాటు సామాజిక దృక్పథాన్ని సైతం విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని ఆమె సూచించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉండాలన్నారు. తాను ఉన్నత ఉద్యోగం సాధించడం కోసం అనుసరించిన విషయాలను ఆమె విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులున్నారు.

మహిళలు, విద్యార్థినుల రక్షణకే షీటీం



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీం ఎస్‌ఐ మహ్మద్ గౌస్

గుర్రంపోడు : మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, యాంటీ డగ్స్‌పై శుక్రవారం మండలంలోని కొప్పోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో షీటీం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్‌ఐ మహ్మద్ గౌస్ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం, నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాల్లో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు, విద్యార్థినులు బయపడకుండా 8712670235 నంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. గుర్రంపోడు ఎస్సై మధు మాట్లాడుతూ అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్‌లైన్ మోసాల బారిన పడవద్దని, లోన్‌యాప్స్ జోలికి పోకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్ పోలీసు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీ, పోలీస్ కళాబృందం ఇంచార్జి ఎస్‌కే హుస్సేన్, చంద్రశేఖర్,మురళి, మండల విద్యాధికారి యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మాడుగులపల్లి : ఇందిరమ్మ ఇళ్లను నిజమైన అర్హులకు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ ప్రభుత్వం తమది ప్రజాపాలన అని చెప్పుకుంటూ ఇందిరమ్మ ఇళ్లను అధికార పార్టీ నాయకులకు ఇస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లిస్టును విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ అధికార పార్టీ నాయకులకే ఇళ్లను కేటాయిస్తూ పేదలను మోసం చేస్తుందన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీఓ తిరుమలస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సైదులు, యాదగిరిరెడ్డి, తవిటి సైదులు, నాగరాజు, గంగాధర్, శ్రీను పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

దేవరకొండ : ఈనెల 15న దేవరకొండ పట్టణంలో నిర్వహించనున్న సీపీఐ 23వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో చేపట్టిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్, డిండి ఎత్తిపోతల పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు దేప సుదర్శన్‌రెడ్డి, ఉప్పునూతల వెంకటయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చయ్య, జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు, రాంరెడ్డి, తదితరులున్నారు.

ప్రభుత్వ బడుల బలోపేతానికి సహకరించాలి

నిడమనూరు : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు, దాతలు సహకరించాలని నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కోరారు. శుక్రవారం మండలంలోని ముప్పారంలోని ప్రభుత్వ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాత, మాజీ సర్పంచ్ అల్లంపల్లి మైసయ్య సమకూర్చిన టై, బెల్టులు, ఐడీ కార్డ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాస్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నర్సింగ్ విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు ఎం రమేష్, ఉపాధ్యాయులు కోటయ్య, గోవర్ధన్, బొల్లెపల్లి వెంకన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



పీకే మల్లేపల్లిలో విద్యార్థులకు టై, బెల్టు అందజేస్తున్న అనిల్‌రెడ్డి

చింతపల్లి : మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలోని 40మంది విద్యార్థులకు టై, బెల్ట్, బ్యాడ్జీలు, ఐడీ కార్డు, షూలను బీజేపీ జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి సొంత ఖర్చులతో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తరగతి గది నుంచే విద్యార్థి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఎన్. గణేష్, ఆర్.లక్ష్మి, ఎం. సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి



త్రిపురారం : అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సంజయ్

త్రిపురారం : పాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని త్రిపురారం మండల వైద్యాధికారి డాక్టర్ మాలోతు సంజయ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజీవ్ కాలనీలోని ఎస్టీ మినీ గురుకులంలో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో విద్యార్థులు పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శైలజ, ప్రదానోపాధ్యాయులు భారతీ, హెల్త్ సూపర్‌వైజర్ కమలమ్మ, ఏఎన్‌ఎంలు కృష్ణకుమారి, లీలా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

నాగార్జునసాగర్: మహాత్మాజ్యోతి బాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల విద్యాలయంలోని విద్యార్థులకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై డాక్టర్ నగేష్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా జ్వరాలపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు. జ్వరం వచ్చినట్లు నిర్ధారణ అయిన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపాల్ రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత, వైద్యసిబ్బంది లింగయ్య, గంగాబాయి, తిరుమలాచారి, బీసీగురుకులం వైద్య సిబ్బంది రజనీ, నాగమణి పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



డిండి : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొండమల్లేపల్లి : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలుపర్చేందుకు రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరు వేమన్‌రెడ్డి, కైసర్‌ఖాన్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, మాడుగుల యాదగిరి, లాలునాయక్, చంద్రకల, జగదీష్ పటేల్, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిండి: రాష్ట్రంలో భవిష్యత్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తా వద్ద ఆ పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ యూత్ మండలాధ్యక్షుడు గడ్డమీది సాయికుమార్, రాములు, కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, ఖలీం, ఉమర్, వేణుగోపాల్, పర్వతాలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



కిరాణా మర్చంట్స్ నూతన కార్యవర్గ సభ్యులు

నిడమనూరు : నిడమనూరు కిరాణా మర్చంట్స్ నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గంలో కిరాణా మర్చంట్స్ అండ్ బేకరి అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా చీదెళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కామిశెట్టి కుమార్, కార్యదర్శిగా కమ్మాల శ్రీను, సంయుక్త కార్యదర్శిగా చిత్తనూరు కిరణ్‌కుమార్, కోశాధికారిగా కోట్ర వెంకన్న, గౌరవ అధ్యక్షుడిగా మిట్టపల్లి రాంబాబు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నికపై బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లం రవి, కిరాణా మర్చంట్స్ నాయకులు శ్రీను, ముఖేష్, శ్రీను, అట్టెం సూరేందర్, రాము, సాయిబాబా హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



మిర్యాలగూడ : మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

మిర్యాలగూడ : ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్ అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల, కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, ఎంఈఓ బాలాజీనాయక్, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపాల్ అరుణ, ఎస్‌ఓ కవిత ఉన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత్ సెంటర్, కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాతంగి రమేష్, , ఎంపీఓ ఎండీ మెసిన్‌బిన్ అహ్మద్ ఉన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

దేవరకొండ : వికలాంగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి దేవరకొండ డివిజన్ నాయకులు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 13న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించిన వికలాంగుల గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే బాలునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. జి.సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శ్రీరామదాసు వెంకటాచారి, కృష్ణయ్య, కిషన్‌లాల్, అంజయ్య, పార్వతి, భాస్కర్, చెన్నయ్య, రామేశ్వరి పాల్గొన్నారు.